# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

శనివారం 21, అక్టోబర్ 2023 | పేజీలు: 04




# జననేత గువ్వలకు జై...

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)
-చారగొండ వెంకటేష్ అక్టోబర్ 20:

**అచ్చంపేట నియోజకవర్గ** ఎమ్మెల్యే ప్రజల జననేతను ముచ్చటగా మూడోసారి అచ్చంపేట గడ్డపై గెలిపించుకుంటామని ఉంగూరు మండలలోని ఉప్పలపాడు గ్రామ ప్రజలు ముక్తకంఠం తో అంటున్నారు. శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో ప్రచారానికి వెళ్లిన జననేతకు ఈ ప్రాంత అభివృద్ధి ప్రధాత ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు జై కొడుతూ ప్రచారంలో పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారానికి వెళ్లిన సందర్భంగా ఊరూరా ప్రజలు ఆటపాటలతో ఘన స్వాగతం పలుకుతూ గులాబీ జెండా వెంటనే మేముంటా మని ధీమా వ్యక్తంచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మరోసారి అవకాశం ఇచ్చి మిగతా 2లో..



- అచ్చంపేట గడ్డపై ముచ్చటగా మూడోసారి గెలిపించుకుంటాం..
- నియోజకవర్గ ప్రజల శపథం



# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

- 2వేల లీటర్ల బెల్లంఊట ధ్వంసం..

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 20:

**మండలంలోని తులసియా** తండా, సోమారపు కుంట తండాలో గుడుంబా స్థావరాలపై శుక్రవారం ఉదయం తొర్రూర్ పోలీసులు దాడులు చేపట్టారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళలో గ్రామాల్లో బెల్ట్ షాపులు, గుడుంబా స్థలాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. ఈ దాడుల్లో 30లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని, 2000 లీటర్ల బెల్లంఊట ధ్వంసం చేసి నలుగురిపై కేసు నమోదు చేశారు. దాడుల్లో తొర్రూర్ సీఐ సత్యనారా యణ, ఎస్సై జగదీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫోకస్ న్యూస్ దినపత్రిక, న్యూస్ ఛానల్ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం

- మెదక్ జిల్లా జర్నలిస్టులకు ఐడీ కార్డులు, లోగోలు పంపిణీ
- హాజరైన జిల్లాల ప్రతినిధులు, జర్నలిస్టులు

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 20:

**తెలంగాణలో** గత రెండు సంవత్సరాల నుండి నేటి ఫోకస్ దినపత్రిక, న్యూస్ ఛానల్ అశేష ప్రజాధరణ పొందుతూ ఎప్పటికప్పుడు న్యూస్ రంగంలో ముందుకు దూసుకుపోతున్న మిగతా 2లో..













# జననేత గువ్వలకు జై..

(మొదటిపేజీ తరువాయి..)

హ్యాట్రిక్ విజయంతో గులాబీ జెండాను గెలిపించాలని ప్రజలను కోరారు. మీ నిండు ఆశీర్వాదంతో మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు దగ్గరుండి మరిన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధినీ అందించి తెలంగాణ రాష్ట్రాన్ని ఉన్నతమైన స్థానంలో ఉంచుతామని వివరించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు గమనించి మీ అమూల్యమైన ఓటును బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత ఎన్నో అనేకమైన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీపీ భీమమ్మ లాలుయాదవ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంద రాజేందర్ రెడ్డి, మాజి మండల అధ్యక్షుడు గణేష్ రావు, నరేందర్ రావు, ప్రశాంత్ రావు, జిల్లా కో-ఆప్షన్ హమీద్, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకూ సురేందర్, సర్పంచు శ్రీనివాస రెడ్డి, నాయకులు జంగిరెడ్డి, నర్సిరెడ్డి, సైదులు, గణేష్, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఫోకస్ దినపత్రిక, న్యూస్ ఛానల్ ప్రాంతీయ కార్యాలయం ప్రారంభం..



(మొదటిపేజీ తరువాయి..)

ఫోకస్‌న్యూస్ దినపత్రిక, ప్రాంతీయ కార్యాలయాన్ని ఉమ్మడి మెదక్ జిల్లాలోని సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట మండలంలో శుక్రవారం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి చారకొండ వెంకటేష్, మెదక్ జిల్లా ప్రతినిధి భామిని రఘుపతి సమక్షంలో ప్రారంభించడం జరిగింది. ముందుగా ఈ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి చారకొండ వెంకటేష్‌కు మెదక్ జిల్లా ప్రతినిధి భామిని రఘుపతి శాలువాతో సత్కరించారు. వెంకటరమణ, అంతయ్య, భరతులకు సత్కరించారు. ఫోకస్ న్యూస్, ఛానల్ ఛైర్మెన్ చీఫ్ ఎడిటర్ తరుణ్ ఆదేశాల మేరకు సదాశివపేట మండలంలోని ఫోకస్ న్యూస్ ప్రాంతీయ కార్యాలయాన్ని వారి బృందం ప్రారంభించడం జరిగింది. ప్రారంభోత్సవానికి నాగర్ కర్నూల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ మంతటి వెంకటరమణ, కల్వకుర్తి నియోజకవర్గం రిపోర్టర్ గంధం అంతయ్య, అచ్చంపేట నియోజకవర్గం ఆర్, భరత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉమ్మడి మెదక్ జిల్లా రిపోర్టర్లకు ఫోకస్ న్యూస్ ఐడి కార్డ్స్, లోగోలు, టీ షర్ట్స్ ఇచ్చారు. అనంతరం వార్త సేకరణ, ప్రజల్లో మెలిగే విధానం పై కూలంకశంగా వివరించారు. కార్యక్రమంలో శంకర్పల్లి మండల్ జి.శ్రీనివాసులు, మునిపల్లి మండల్, బసవరాజ్, రేగోల్ మండల్ వీరప్ప, రాయికోడు మండల్ రాజులు పాల్గొన్నారు.



## ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపు, శిక్షణా తరగతులపై వీడియో కాన్ఫరెన్స్





**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 20:** హైదరాబాద్ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం నుండి రాష్ట్ర ఎన్నికల అడిషనల్ సెక్రెటరీ లోకేష్ కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లాల ఎన్నికల అధికారులతో ఎన్నికల సిబ్బందికి విధుల కేటాయింపు, శిక్షణ తరగతులు, ఎలక్షన్స్ సంబంధిత అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నుండి ఎన్నికల అధికారి కలెక్టర్ కె.శశాంక. సహాయ ఎన్నికల అధికారి ఎం.డేవిడ్, సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ సెక్రటరీ లోకేష్ కుమార్, మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ ఎన్నికలు- 2023, కు సంబంధించి ఎన్నికల సిబ్బందికి విధులు కేటాయించి ప్రదేశాలు సూచించాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్స్ లకు మాస్టర్ ట్రేనర్స్ చే శిక్షణ తరగతులు నిర్వహించాలని, ఎన్నికల విధులకు సంబంధించి సిబ్బందిని అదనంగా సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె.శశాంక మాట్లాడుతూ ఎన్నికల విధులకు కేటాయించే సిబ్బంది వివరాలు నమోదు చేసి ఆర్డర్స్ జారీ చేసి, శిక్షణ నిర్వహించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి సుబ్బారావు, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్, ఈడియం ప్రశాంత్, తహశీల్దార్ భగవాన్ రెడ్డి, డి.టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితోనే ఎదగాలి

- మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్

**ఉమ్మడి మెదక్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-బామిని రఘుపతి అక్టోబర్ 20:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని మహమూద్ మహబూబ్ సుగుణ ఫ్రెష్ చికెన్ పాయింట్ ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ విచ్చేసి తన చేతుల మీదుగా కోళ్ల ఫారం ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ మాట్లాడుతూ యువత స్వశక్తితోనే వ్యాపార రంగంలో అభివృద్ధి సాధిస్తున్నారని, యువత వ్యాపారం ద్వారానే ఆర్థికంగా ఎదుగుతున్నారన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ మహిముద్ ను చింత గోపాల్ అభినందించడం జరిగింది. వ్యాపారస్తుడు మహమూద్ విచ్చేసిన అతిథులకు శాలువాతో పూలమాలలు వేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, బిఆర్ఎస్ నాయకులు తులసి, పద్మశాలి యువత గౌరవ అధ్యక్షులు డబ్బా నాని తదితరులు పాల్గొన్నారు.






# ఐడీఓసీ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు

**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 20:** ఐడిఓసి కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. అన్ని శాఖలలో పనిచేయుచున్న మహిళా ఉద్యోగులు రంగు రంగు పూలతో తయారు చేసిన బతుకమ్మలతో పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ కె.శశాంక, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తో కలిసి బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి బతుకమ్మ ఆడారు. అందరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అందరూ సంతోషంగా, ఆనందంగా ఉండాలని దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎప్పుడు ఉద్యోగ విధుల్లో బిజీగా ఉండే ఉద్యోగులు ఎంతో ఉల్లాసంగా బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు.ఈ వేడుకల్లో జడ్పి సీఈఓ రమాదేవి, డి.ఆర్.డి.ఏ సన్యాసయ్య, తదితర అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.






# ఓటు వేద్దాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిద్దాం..

◆ జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 20:** జిల్లా కలెక్టర్ కె.శశాంక ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ.పాటిల్ తో కలిసి ఐడిఓసిలో నిర్వహించబడుచున్న ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కంట్రోల్ రూమ్ కి వచ్చే ఫిర్యాదులు, చేపడుతున్న చర్యలను పరిశీలించారు. సి-విజిల్ యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, పరిష్కార వివరాలు అడిగి తెలుసుకున్నారు. 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారి ద్వారా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1950, లకు కాల్ చేసి ఫిర్యాదులు, సందేహాలు పరిష్కరించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. అనంతరం మీడియా సెంటర్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ కె శశాంక, ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తో పాల్గొని మాట్లాడుతూ18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరు చెక్ చేసుకోవాలని, అందుకుగాను ఓటరు హెల్ప్ లైన్ యాప్ ను డౌన్ లోడ్ చేసి చెక్ చేసుకోవాలని ఓటరు జాబితాలో పేరు లేని వారు అక్టోబర్ 30 వరకు నమోదు చేసుకోవడానికి గడువు ఉందని అన్నారు.జిల్లాలోని ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, మన జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదయ్యేలా అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరు ఇతరులకు ఓటు ప్రాముఖ్యతపై వివరించాలని కలెక్టర్ సూచించారు.ఓటరు సంబంధిత సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. మీడియా ద్వారా ఓటు ప్రాముఖ్యత పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కోరారు.జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుదమని ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని , ఆదారాలు లేని నగదు, మద్యంపై, ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని, రూ.50వేల రూపాయల నగదు కంటే ఎక్కువ మొత్తంలో తీసుకెళ్లే వారు పెద్ద మొత్తంలో బంగారం, ఇతర వస్తువులను తీసుకెళ్లేవారు సరియైన ఆధారాలను చూపించాలని,లేని యెడల నగదు, ఇతర వస్తువులు, బంగారం ఆభరణాలు సీజ్ చేయడం జరుగుతుందని ఎన్నికలను స్వేచ్ఛ వాతావరణం లో మరియు నిష్పక్షపాతముగా నిర్వహించడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుంది అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్పీ తో కలిసి డిఆర్డీఏ వారి ఆధ్వర్యంలో రూపొందించిన ఓటరు చైతన్య గీతం సి.డి, అందుకు సంబంధించిన స్టిక్కర్ లను ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు.

# దేవీ శరన్నవరాత్రుల ఉత్సవంలో కుంకుమ పూజ

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 20:**



పట్టణ కేంద్రంలోని దేవీ శరన్నవరాత్రులఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.. త్రినేత్ర యూత్ ఆధ్వర్యంలో ఆరవ రోజు సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. అనంతరం కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో



పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో త్రినేత్ర యూత్ సభ్యులు మహేష్ చంద్ర,ఆదిత్య, జె.సాయి,మనోజ్, ఆదిత్య, ప్రవీణ్, సందీప్, డి. సాయి, జీ. శివ, సాయి శివ ప్రసాద్, భారత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలు, వీవీ ప్యాట్స్ ర్యాండమైజేషన్..

**మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 20:** కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ కె.శశాంక, సహాయ ఎన్నికల అధికారి ఎం.డేవిడ్ ముఖ్య ఎన్నికల అధికారి, తెలంగాణ రాష్ట్రం ఆదేశాలను అనుసరించి మహబూబాబాద్ జిల్లాకు కేటాయించిన ఇ.వి.యం, వి.వి.పాట్స్‌ను మహబూబాబాద్ జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిదుల సమక్షం లో మొదటి రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించి అట్టి ప్రక్రియనుసరించి మహబూబాబాద్ జిల్లా లోని రెండు నియోజకవర్గాలకు పోలింగ్ కేంద్రం ల సంఖ్యా ఆధారముగా ఇ.వి.యం మరియు వి.వి.పాట్స్ లను కేటాయించనైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.


